ఖిల్లాఘణపురం సర్పంచ్‌కు డాక్టరేట్

అభినందించిన అదనపు కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 02 ప్రభాతవార్త: డాక్టరేట్ బిరుదు, సర్టిఫికేట్ తో పాటు మెడల్ వచ్చినందుకు ఖిల్లాఘణపురం సర్పంచ్ వెంకటరమణ ను అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అభినందించి సత్కరించారు. మన భారతదేశంలో సమాజం కోసం వివిధ రంగాలలో సేవలందిస్తూ నిజాయితీగా పని చేసేవారిని పీస్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ వారు గుర్తించి వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా వివిధ రాష్ట్రాల నుండి 50మందిని 2022 సంవత్సరం గుర్తించి వీరందరికి డాక్టరేట్ బిరుదుతో సర్టిఫికేట్ తో పాటు మెడల్‌తో సత్కరించారని అన్నారు. వీరిలో ఖిల్లాఘణపురం సర్పంచ్ సేవారంగంలో ఎంపిక చేయడం నా అదృష్టంగా భావిస్తాను, నాపై ఇంకా బాద్యతలు పెరిగాయని భావిస్తున్నానని ఖిల్లాఘణపురం సర్పంచ్ అన్నారు. మొదటిసారి మన ప్రాంతానికి ఇలాంటి అవార్డు రావడం నేనెంతో గర్వపడుతున్నాను. దేశంలోనే మన జిల్లా వనపర్తి అభివృద్ధిలో 16వ స్థానంలో నిలిచింది. ఇదంతా మన మంత్రి నిరంజన్ రెడ్డి కృషి వల్ల సాధ్యం అయ్యిందని అన్నారు.

మహబూబ్‌నగర్
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

41వ జాతీయ స్థాయి షూటింగ్‌కు శ్రీలత ఎంపిక

నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 02 ప్రభాతవార్త: గత అక్టోబర్ చివరి వారంలో మహబూబ్‌నగర్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన 41వ జూనియర్ షూటింగ్ బాల,బాలికల విభాగంలో నారాయణపేట జిల్లా నుండి షూటింగ్ బాల బాలికల జట్టులో ఉజ్జల్లి గ్రామానికి చెందిన పేద రైతు కుటుంబానికి చెందిన సుమలత రాజగోపాల్ రెడ్డి కూతురు శ్రీలత పాల్గొని క్రీఆ ప్రతిభను చాటి జాతీయస్థాయి 41వ జూనియర్స్ షూటింగ్ బాల క్రీడలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటీ బి.గోపాలం, కోచ్ పీఈటీ రమేష్ కుమార్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి షూటింగ్ బాల పోటీలకు ఎంపికైన శ్రీలత ప్రస్తుతం హైదరాబాద్ దోమలగూడ ప్రభుత్వ ఫిజికల ఎడ్యుకేషన్ కాలేజీలో రెండో సంవత్సరం పీఈటీ ట్రైయినింగ్ చేస్తుందని వారు తెలిపారు. జాతీయస్థాయి 41వ జూనియర్స్ షూటింగ్ బాల క్రీడలకు ఎంపికైన శ్రీలత ఈనెల 11నుండి 14వరకు మధ్యప్రదేశ్ భూపాల్ నగరంలో జరుగు జాతీయస్థాయి షూటింగ్ బాల పోటీలలో మన తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొంటుందని వారు తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయు నాయకులు

వనపర్తి టౌన్,నవంబర్ 02 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో నిరుపేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ 2008 భూపోరాటంలో భాగంగా పేదలకు అప్పటి ప్రభుత్వం 685 మందికి అప్పాయిపల్లి శివారు సర్వే నెంబర్ 974 మబ్బుగుట్ట పీర్లగుటంట సర్వే నెంబర్ 143,145 లలో ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని కానీ పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు చూపలేదని అదేవిధంగా కనీస సౌకర్యాలు కల్పించలేకపోతేవడంతో పేదలు ఇండ్లు నిర్మించుకోలేదన్నారు. ఇప్పుడు పీర్లగుట్ట మబ్బుగట్టలలో స్థలాలు అన్యాయక్రాంతం అయ్యాయని అన్నారు. అప్పాయిపల్లి శివారులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తున్నారని దీంతో పట్టాలు ఇచ్చిన నిరుపేదలు వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలిచ్చిన పేదలందరికి ఇండ్ల స్థలాలు చూపి ఇంటి నిర్మాణ కోసం రూ. 5లక్షలు ఇవ్వాలని పట్టణంలో ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు 10వేలమందికి పైగా ఉన్నారని వారికి కూడా ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని ఇండ్లు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఒకరికి రెండు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యాయని మాదృష్టికి వచ్చాయని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ జరగాలని నిజమైన పేదలకు లడ్డీదారులుగా గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే తామే ప్రభుత్వ స్థలాలో ఎర్ర జెండాలు పాతి మరో భూ పోరాటానికి నాంది పలుకుతామని వారు హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్‌కు అందజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీ, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీఐటీ యు నాయకులు డి.కురుమయ్య, మదన్, నందిమల్ల రాములు, కేవీపీఎస్ నాయకులు గట్టయ్య, గంధం కురుమయ్య, ఐద్వా నాయ కులు సాయిలీల, రేణుక, గాయిత్రి, కమల, అర్జున్, గౌతమ్, నరసింహ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

ఈటల రాజేందర్ దాడిపై నిరసనల వెల్లువ

వనపర్తి టౌన్,నవంబర్ 02 ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా బీజేపీ ప్రచారంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మునుగోడు మండల పలివెల గ్రామంలో ఈటెల జమున పుట్టినిల్లు లో ప్రచారం చేస్తుండగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరులు టీఆర్ఎస్ నాయకులు విచక్షణ రహితంగా బీజేపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో దాడి చేసి, ప్రచార రథం, బీజేపీ నాయకుల కార్లు ధ్వంసం చేయడం జరిగింది. ఈటల రాజేందర్, బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయడంతో తీవ్ర గాయాలయ్యారు దీని నిరసిస్తూ వనపర్తి జిల్లాలోని రాజీవ్ చౌక్ లో టీఆర్ఎస్ ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఎలక్షన్ కమిషన్ అధికారులు జోక్యం చేసుకొని పల్లా రాజేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ , జిల్లా కార్యదర్శి పరుశురాములు, సంస్థగత కార్యదర్శి బుడ్డన్న, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, రాయన్న, విష్ణువర్ధన్ రెడ్డి, కరీం, ప్రవీణ్, జేపీ వెంకట్, విక్రమ్, వెంకటేష్ నాయుడు, ఓం ప్రకాస్ చారి, బాబురావు, సుబ్రమణ్యం, బి.రాము, పి.రాము, గజరాజుల తిరుమలేష్, జ్ఞానేశ్వర్, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

టీఆర్ఎస్ నాయకుల తీరు నిరసిస్తూ అమరచింతలో బీజేపీ నిరసన ర్యాలీ

అమరచింత,నవంబర్ 02 ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ నాయకులు ఈటల రాజేందర్ ప్రచారం చేస్తున్న సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం అమరచింత మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్లే కార్డుల పట్టుకొని పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వ రాజు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని భయంతో బీజేపీ ప్రచార రథాలను ధ్వంసం చేస్తూ బీజేపీ నాయకులపై దాడి చేయడం పిరికిపంద చర్యగా భావిస్తున్నామని వారు అన్నారు. టీఆర్ఎస్ నాయకులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన ప్రజలు బీజేపీ పార్టీని ఆదరిస్తున్నారని బీజేపీ నాయకులపై దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాజీనామా చేస్తున్నట్లు నకిలీ లెటర్ ప్యాడ్ సృష్టించి ఫోర్జరీ సంతకం చేసిన వారిని గుర్తించి కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, భీమ్ రెడ్డి, పి.సురేష్, గొల్ల శ్రీను, ఎం.అనిల్, భరత్, ఎస్.రవి, నరసింహులు గౌడ్, ఒగ్గు రామలింగం, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా నాయకులు

ఎస్సై రామస్వామికి వినతిపత్రం అందిస్తున్నచెలిమిళ్ల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

వనపర్తి టౌన్,నవంబర్ 02 ప్రభాతవార్త: మన భారత రాజ్యాంగం నిర్మాతమా, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అగ్రకులాలకు చెందిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బీజేపీ వనపర్తి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం గద్వాల జిల్లాధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో భారత నిర్మాణ, దళితులకు స్ఫూర్తి ప్రదాత అయిన గొప్ప మానవతావాది డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పట్టపగలు స్థానికులు చూస్తుండగానే అదే గ్రామానికి చెందిన కులపిశాచి రెడ్డి వర్గానికి చెందిన రఘురెడ్డి కుల అహంకారంతో విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని దళితుల మనోభావాలను చిద్రం చేయడమే అవుతుందని జిల్లా అధికార ప్రతినిధి గోర్లబాబు రావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారపోగు సుబ్రమణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయిన దొరల పాలనలో దళితులకు దళితవర్గానికి చెందిన విగ్రహాలకు, దళిత వర్గానికి చెందిన సమాదులకు రక్షణలేదు అని అన్నారు. ఈ దొరల చేతిలో పాలన ఉన్నంత కాలం దళితులకు రక్షణలేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, పోలీసు యంత్రాంగం మొద్దు నిద్ర వీడి మనభారత రాజ్యాంగం ప్రకారం దళితులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మహనీయులు అయిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిబాబురావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం పత్రికా ముఖంగా డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహం కూల్చిన నేరస్తులను దేశ బహిష్కరణ చేయాలి

గద్వాల్ జిల్లాలో దేవులపల్లి గ్రామంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రమాన్ని ధ్వంసం చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని దేశ ద్రోహం కేసులు నమోదు చేసి దేశ బహిష్కరణ చేయాలని దళిత అభివృద్ధి సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని కర్రెమ్మ గుడి దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. మహనీయులను స్వాతంత్ర్య సమరయోధులను అవమాన పరిచే వారిని ఉపేక్షించకుండా దుండగుడు ఎంతటి వాడైనా దేశద్రోహిగా ప్రకటించాలని దళిత సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులతో కాంస్య విగ్రహాన్ని అదే ప్రదేశంలో కొత్త విగ్రహాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ సంఘటనకు సంబందించి గృహ మంత్రిత్వ శాఖకు సమాచారం చేరవేసి చట్టాలను కఠిన తరం చేయాలని వారు కోరారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి,నవంబర్ 02 ప్రభాతవార్త: మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల రేవుల పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుర్మార్గున్ని వెంటనే కఠినంగా శిక్షించాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు గట్టు మన్నెం డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డా.బాబా సాహేబ్ అంబేద్కర్ సూచించన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. ప్రపంచ మేధావిని అవమానపరిస్తే తల్లిదండ్రులను అవమానించినట్లే అని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహ రించే చట్టాలు రావాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా

కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న దళిత సంఘం నాయకులు

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇలాంటి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిం చాలని, అదే స్థానంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం డ్యాం రేవులపల్లి గ్రామంలో భారతరత్న డా.బాబాసాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగున్ని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత దేశానికి తన సర్వస్వం దారబోసి అణగారిన వర్గాలకు రాజ్యాగం రాసి అనేక హక్కులు కల్పించి సమాజ మార్పు కోసం పాటుపడిన మహనీయుడన్నారు. విగ్రహం ధ్వంసం చేసినంత మాత్రాన ఆయన ఆశయాలు లేకుండా చేయగలరా కేంద్రంలో మనువాద ఆలోచనతో రాజ్యాంగం పెనుప్రమాదంలో పడిందని అణగారిన వర్గాల పై దాడులు దౌర్జన్యాలు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు పోలీసులు రక్షణ కల్పించాలని విగ్రహాల ధ్వంసాలకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం డ్యాం రేవులపల్లిలో అంబేద్కర్ విగ్రహం తిరిగి పున:ప్రతిష్టించాలని దుండగున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు గంధం గట్టన్న, జిల్లా నాయకులు డి.చంద్రశేఖర్, జి.మల్లేష్, బిసన్న,బి.మల్లేష్, ఖాజా, జి.శివ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్‌లో..

పెబ్బేరు రూరల్,నవంబర్ 02 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా డ్యాం వేములపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాణ డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుని రఘు రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితుని కఠినంగా శిక్షించాలని పెబ్బేరు మండలం చెలిమిళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి బుధవారం పెబ్బేరు పోలీసు స్టేషన్ లో ఎస్సై రామస్వామి కి, అలాగే తహసిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసిల్దార్ విజయసింహా కి వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక సుభాష్ చౌరస్తాలో చెలిమిల్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు టి.మహేష్, మాజీ అధ్యక్షుడు గాడిమోడీ మన్నెం మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా డ్యాం రేవులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబే ద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కూర రఘు రెడ్డి అనే నిందితుడు పట్టపగలు గ్రామంలోని స్థానికులు చూస్తుడగా మధ్యాహ్నం సమయంలో మున్నూరు కాపు కులానికి చెందిన కూర రఘురెడ్డి మతోన్మాద కుల దురాహకారంతో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటు అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఒక గద్వాల జిల్లాలోని అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. మతోన్మాద శక్తులు రాజ్యాంగం మీద గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని ఈ మతోన్మాద శక్తులు విగ్రహాలను ధ్వంసం చేస్తే మతోన్మాద శక్తులను గుర్తించి శిక్షించాలని కోరారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన స్థలంలోనే కాంస్య విగ్రహాన్ని స్థాపించడంతో పాటు జ్యోతిబాపూలే విగ్రహాన్ని కూడా స్థాపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షుడు లక్ష్మన్న, క్యాషియర్ టి.కృష్ణ, జి.రాములు, కె.రాములు, జి.గౌరయ్య, టి.రాజు, జి.పెద్దయ్య, జి.కుక్కన్న, జి.బాలరాజు, జి.మనోజ్, కె.అర్జున్, అంబేద్కర్ యువ జన సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికైక్య పోరాటాల రథసారథి సీఐటీయు

సీఐటీయు జిల్లా మహాసభల పోస్టరును విడుదల చేస్తున్న సీఐటీయు నాయకులు

వనపర్తి టౌన్,నవంబర్ 02 ప్రభాతవార్త: కార్మికైక్య పోరాటాల రథసారథి సీఐటీయు వనపర్తి జిల్లా 3వ మహాసభలు కొత్తకోట పట్టణంలో నవంబర్ 24, 25 తేదీలలో జరగబోతున్నాయని బుధవారం సీఐటీయు జిల్లా కార్యలయంలో జిల్లా మహాసభల పోస్టరును విడుదల చేశారు. ఈ మహాసభలకు సీఐటీయు అచలభారత ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఎం.సాయిబాబ, సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్, సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ పి.జయలక్ష్మీ పాల్గొంటారు. నవంబర్ 24న జిల్లాలోని కార్మిక నేతలతో, ప్రతినిధుల సభ జరుగుతుందని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభలో గత 3సంవత్సరాల కాలంలో కార్మికుల సమస్యలపై సీఐటీయు చేసిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్మికుల సమస్యలపై వాటి పరిష్కారం కోసం ఉద్యమించేందుకు తీర్మానాలను చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై రాబోయే కాలంలో బలమైన ఉద్యమాలు నిర్మించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. ఈ మహాసభ జయప్రదానికై కార్మికులు, శ్రేభిలాషులు, హార్థిక, ఆర్థిక సహకారం అందించి ఈ మహాసభలను విజయవంతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. సీఐటీయు జిల్లా మహాసభల పోస్టరు ఈ సందర్భంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, ఆర్ఎన్ రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, శ్రీహరి, కోశాధికారి శారద, సీఐటీయు జిల్లా నాయకులు డి.కురుమయ్య, నందిమల్ల రాములు, గంధం సుమన్, గంధం మదన్, రాబర్ట్, ఊషన్న తదితరులు పాల్గొన్నారు.

పరిమితులకు లోబడే లేఅవుట్లు చేయాలి

అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 02 ప్రభాతవార్త: ప్రభుత్వ పరిమితులకు లోబడే లేఅవుట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ పరిమితుల వద్ద లేఅవుట్లను పరిశీలించారు. అనంతరం పీఆర్ఈఈ, ఆర్ అండ్ బీ ఈఈ, ఇరిగేషన్ఈఈ, విద్యుత్ ఈఈ, కొత్తకోట తహసిల్దార్, మున్సిపల్ కమిషర్, టీపీఎస్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో, పాఠశాల ప్రాంగణంలో కూడా పారిశుద్య పనులు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీరు అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి నల్ల కులాయి ఉందా లేదా అని అడిగారు. రహదారి మొక్కల ప్లాంటేషన్ సరిగా ఉండేలా చూడాలని, ప్రతి రోజు నీరు పట్టించాలని ఆదేశించారు. కంపోస్ట్ షెడ్డు నిర్మాణం ఎంతవరకు జరిగిందని వారంలో పూర్తి చేయాలన్నారు. టీకేపీ, టీఎస్పీపీ పనులు ఏ మేరకు జరిగాయని వారంలో పనులు పూర్తి చేయాలన్నారు. టీఎస్ బీ పాస్ దరఖాస్తు వెంటనే పరిశీలించి వాటిని పంపాలన్నారు. పట్టణంలో ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు నివేదికలు జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. శానిటేషన్ పనులు మేనేజర్ ప్రతి రోజూ చూసి వాటి ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు.

ఎస్సై పోలీసు పరీక్షల క్వాలిపై విద్యార్థులకు శిక్షణ

ఇటిక్యాల,నవంబర్ 02 ప్రభాతవార్త: గత నెలలో నిర్వహించిన ఎస్సై, పోలీస్ పోస్టుల భర్తీకి నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు 10వ బెటాలియన్ లో ఉచితంగా కమాండెంట్ రాంప్రకాష్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. గత నెల రోజుల నుంచి 10వ బెటాలియన్ లో కమాండెంట్ శ్రీరాం ప్రకాష్ ఆధ్వర్యంలో ఉచితంగా ఈవెంట్స్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. ప్రత్యేకంగా బుధవారం కమాండెంట్ రాంప్రకాష్ వారితో ఇంటరాక్ట్ అయి 1600మీ,800 మీటర్ రన్నింగ్ ఈవెంట్స్‌ను అతి సులభంగా తక్కువ సమయంలో ఎలా చేరుకోవాలో టిప్స్ అండ్ ట్రిక్స్ చెప్పారు. అదేవిధంగా బెటాలియన్‌లో లాంగ్ జంప్, షాట్‌పుట్ లాంటి ఈవెంట్స్ ప్రాక్టీస్ చేసుకోవడానికి మంచి వసతులు కలవు కాబట్టి ప్రతి ఒక్కరు నిబద్ధతో శిక్షణ కొనసాగించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వనపర్తి టౌన్,నవంబర్ 02 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ప్రదాన రోడ్డుపై అడ్డంగా ఉన్న ఎల్‌టీ లైన్ మార్చడం, స్థంభాలు పాతడం, కొత్త ఎల్‌టీ 11కేవీ లైన్ లాగడం పాత ఎల్‌టీ లైన్ కు ఉన్నటువంటి గృహ, వ్యాపార, పరిశ్రమల వైర్లను కొత్తగా లాగినటువంటి వైర్‌లకు కలపడం లాంటి నేడు చేపట్టడం జరుగుతుంది. అందువలన గాంధీ చౌక్,హనుమాన్ టేకిడి, మారెమ్మకుంట, శ్వేతానగర్, రామా టాకీస్ , హరిజనవాడ, సంతబజార్, పాన్‌గల్ రోడ్డు, భగత్ సింగ్ నగర్ లలో విద్యుత్ సరఫరాలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అంతరాయం ఉంటుందని, గృహ, వ్యాఆపర, పరిశ్రమలకు సంబందించిన వినియోగదారులు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ టీఎస్ఎస్‌పీడీసీఎల్ పి.నరసింహ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు శ్రీనివాస్ మృతి

శ్రీరంగాపూర్,నవంబర్ 02 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు డాక్టర్ శ్రీనివాస్ బుధవారం హైదరాబ్ గాంధీ ఆసుపత్రిలో గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. గత నెల 27వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శ్రీనివాస్ మృతి ఊహించనిదని, చిన్న వయసులోనే ఇలా అర్దాంతరంగా తనువు చాలించడం చాలా బాధాకరమని, ఏది ఏమైనా విధిరాతను ఎవరూ మార్చలేరని, వారి మృతి వ్యక్తిగతంగా తీరనిలోటని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆసుపత్రి నుంచి కోలుకొని తిరిగి వస్తాడని భావిస్తున్నా తరుణంలో ఇలా అకస్మాతుగా మరణించడం చాలా వేదనకు గురి చేసిందని, అతని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వ పరంగా జరిగే సహాయన్ని కూడా అందజేయడానికి కృషి చేస్తానని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శ్రీనివాస్ భార్య కుమారుడు, కూతురు ధైర్యంగా ఉండాలని, నేను ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.

క్షయ వ్యాధిని నివారిద్

పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం

-సైబేజ్ సంస్థ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్

పూడూరు మండలం సోమన్‌గుర్తిలో పాఠశాల అదనపు గదిస్లాబ్ నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న దృష్యం

పూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని సైబేజ్ సంస్థ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ తెలిపారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామంలో సైబేజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ వారు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో మంజూరీ చేసిన ప్రాథమిక పాఠశాల అదనపు గది నిర్మాణపు పనులను సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ సంస్థనుండి ఇదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బేంచీలు, కుర్చీలు తదితర సామాగ్రిని అందజేశామని వివరించారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో మౌళిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుకొని ఉన్నత పదవులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిలయ్య, ఉపాధ్యాయులు రాము, నరేందర్, మజీద్, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ చొరవతో నాగులపల్లికి బస్సు సౌకర్యం

-ధన్యావాదాలు తెలిపిన యువకులు, విద్యార్థులు

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువకులు

పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలంలోని రుద్రారం, నర్సాపూర్, నాగులపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేక కళాశాలలకు, పాఠశాలలకు వెళ్ళడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఎంఎల్‌సి మహేందర్‌రెడ్డి తాండూరు డిఎంతో మాట్లాడి బస్సు సర్వీసును ప్రారంభించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడంతో నాగులపల్లి, రుద్రారం, నర్సాపూర్ గ్రామాల యువకులు, విద్యార్థులు తదితరులు ఎంఎల్‌సికి ధన్యావాదాలు తెలిపారు.

మన ఊరు-మన బడితో పాఠశాలల అభివృద్ధి

పరిగి నవంబర్ 2, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మనబడి పథకంతో పాఠశాలలను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చని పరిగి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. పరిగి మున్సిపాలిటీలో గల కేంద్ర బాలికల ప్రాథమిక పాఠశాలకు, మన ఊరు -మనబడి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ద్వారా విడుదలైన నిధులతో, చేయాల్సిన పనుల గురించి అధ్యాపకులతో మరియు విద్యార్థినులతో చర్చించారు. పాఠశాలలో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు, అభివృద్ధి పనుల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మునీర్, రవీంద్ర, ప్రధానోపాధ్యాయులు కనకచారి, అధ్యాపక బృందం, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్ తహసీల్దార్ బదిలీ

బదిలీపై వెళ్లిన తహసీల్దార్.

బొంరాస్‌పేట్ నవంబర్2, ప్రభాతవార్త : వికారాబాద్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తు బదిలీపై బొంరాస్‌పేట్ మండల నూతన తహసీల్దార్‌గా షర్మిల రావడం జరిగింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వహీదాఖాతుమ్ వికారాబాద్‌కు బదిలీపై వెళ్ళారు. ఆమే మండలంకు వచ్చిన నాటి నుండి మండల ప్రజలకు అందించిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. తహసీల్దార్ కార్యలయ సిబ్బంది వహీదాఖాతుమ్‌కు శాలువ పూలదండలతో కార్యలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపతహసీల్దార్ కావలి రవి, ఆర్ఐ రవింద్రచారి, కార్యలయ సిబ్బంది, రవినాయక్, విఆర్ఏలు పాల్గొన్నారు.

ఆహార భద్రత పథకం కంది పంటల పరిశీలన

-వ్యవసాయ అధికారి పద్మావతి

బొంరాస్‌పేట్, నవంబర్2, ప్రభాతవార్త : జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి పద్మావతి రేగడిమైలారం గ్రామంలో క్షేత్రస్థాయిలో కందిపంటలను పరిశీలించారు. కందిపంటలో ఆకుగూడ పురుగును అధికంగా పూతదశలో ఆశించినట్లైతే పంట దిగుబడి తగ్గే ఆవకాశం ఉందన్నారు. పురుగు నివారణ కోసం రైతులు మోనోక్రోటోఫాస్ 36% ఎస్ఎల్ 1.6మి.లీ లేదా క్వినాల్ఫాస్ 25'% ఈసి 2.0మి.లీపురుగుల మందులను లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ హేమ, రైతులు పాల్గొన్నారు.

కంది పంటలను పరిశీలిస్తున్న ఎఓ పద్మావతి.

ఈటలపై దాడికి నిరసనగా బిజెపి ధర్నా

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు.

మాట్లాడుతున్న సందీప్‌కుమార్

వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

తాండూరులో పట్టణంలో

తాండూరు, నవంబరు 2, ప్రభాతవార్త: మునుగోడు శాసన సభ ఉప ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ గుండాలు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హెజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై చేసిన భౌతిక దాడి హేయనీయమని బీజేపీ నేతలు అన్నారు. బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షులు గోరెపల్లి సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, నాయకులు నరేష్ మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడిని నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ గుండాలు బీజేపీ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై చేసిన దాడి హేయనీయమని అన్నారు. మునుగోడులో బీజేపీ అభ్యర్థి గెలుపు సంకేతాలను జీర్ణించుకోలేక భయంతోనే టిఆర్ఎస్ నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, టిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంతారం లలిత, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు సాహు శ్రీలత, కౌన్సిలర్ బంటారం లావణ్య, నాయకులు బంటారం భద్రేశ్వర్, దోమ కృష్ణ, భాను పవార్, రామ్ జీ, శ్రీనివాస్, మహేష్, నీరటి రవి, ప్రహ్లాద్‌రావు, రాంచదర్, ప్రకాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో

పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త: తెరాస ప్రభుత్వం చేస్తున్న గూండా రాజకీయాలు మానుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్ హెచ్చరించారు. మునుగోడు నియోజకవర్గంలోని పలవెల గ్రామంలో ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తు బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో తెరాస ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించిన బిజేపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ బిజేపి నాయకులు ప్రజాస్వామికంగా ప్రచారం చేస్తున్న సమయంలో తెరాస ఎంఎల్‌సి పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వారి అనుచరులతో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై, బిజేపి కార్యకర్తలపై, వారి వాహనాలపై రాళ్ళతో, కర్రలతో దాడిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. తెరాస నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన రాబోయే రోజులలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజేవైఎం కార్యదర్శి రమేష్ సాగర్, ఎస్సి మోర్చా ఉపాధ్యాక్షులు భూమె నర్సింహ, మండల ప్రధానకార్యదర్శి హరీష్‌గౌడ్, రాము, సోషల్ మీడియా కో కన్వీనర్ యాదయ్యగౌడ్, ప్రదీప్, శేఖర్, పరిపూర్ణచారీ పాల్గొన్నారు.

పూడూరు మండలంలో

పూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా మంగళవారం ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు జరిపిన దాడికి నిరసనగా బుధవారం పూడూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు జాజుల అనీల్ అధ్వర్యంలో బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా పూడూరు ప్రధాన కూడలిలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీస్ జులుం నశించాలి, సిఎం కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు వెంకటయ్య ముదిరాజ్, ప్రభాకర్‌రెడ్డి, రాజు, మాణిక్యం, అనంతయ్య, శేఖర్, వేణుగోపాల్‌చారి, అనీల్ కుమార్, కంకల్ రవీందర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి మండలంలో

మర్పల్లి నవంబర్ 2 ప్రభాతవార్త : మునుగోడులో ఈటెల రాజేందర్ పై జరిగిన నిరసిస్తూ బుధవారం మర్పల్లి మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తలు ధన్నా నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు రోడ్డుపై బైఠాయించారు మండల బిజెపి అధ్యక్షులు మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతు మునుగోడులో ఓడిపోతామనే భయంతోనే దాడులు చేస్తున్నారని అన్నారు దాడులు చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాడ్ చేశారు. ఎన్ని దాడులు చేసిన బిజేపి విజయాన్ని అపలేరని అన్నారు టిఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలు సరైన బుద్ధి చెపుతారన్నారు ఉప ఎన్నికల్లోనే కాదు వచ్చె ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపడం కాయమన్నారు ఈకార్యక్రమంలో రమేశ్వర్‌రెడ్డి పలువురు కార్యకర్తలు పాల్గోన్నారు.

బొంరాస్‌పేట్ మండలంలో

బొంరాస్‌పేట్, నవంబర్2, ప్రభాతవార్త : మునుగోడు శాసన సభ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో బిజేపి నాయకులు, ఎమ్మేల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ పార్టీ గుండాల దాడికి నిరసనగా మండల బిజేపి అధ్యక్షులు నర్సిములు అధ్వర్యంలో జాతీయ రహదారి 163పై కెసిఆర్ చిత్రపటంకు నిప్పంటించి రోడ్డుపై నిరసన తెలిపారు. మునుగోడులో బిజేపి పార్టీకి పెరుగుతున్న అదరణను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక ఓటమి భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నరని, దమ్ముంటే ప్రజాస్వామిక పద్ధతిలో గెలిచి చూపించాలని అన్నారు. ఎమ్మేల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మరి కొందరు తమ అనుచరులతో ముందస్తు వ్యూహంలో భాగంగా సంచులలో రాళ్ళు తీసుకువచ్చి ఈటెలపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడి అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగురావు, తాలుక ఐటీసెల్ సోషల్ మిడియా కోకన్వీనర్ ముకుంద, ఉపాధ్యాక్షులు రాజు, ఓబిసి మోర్చ అధ్యక్షులు శ్రీనివాస్, కికాన్‌మోర్చ ఉపాధ్యాక్షులు రామయ్య, అనిల్ నాయక్, భీమ నాయుడు, వెంకటయ్య, కార్యకర్తలు పాల్గోన్నారు.

కొడంగల్‌లో

దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి కార్యకర్తలు

రోడ్డుపై నిరసన తెల్పుతున్న బిజేపి నాయకులు.

కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళనలో పాల్గొన్న బీజేపీ నాయకులు

కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త : మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ నాయకుల దాడి హేయమైన చర్య అని బీజేపీ సీనియర్ నాయకులు పున్నంచంద్‌లాహోటీ, పార్టీ జిల్లా కార్యదర్శి కె.చంద్రప్ప తదితరులు అన్నారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడికి నిరసనగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమిని గ్రహించిన టీఆర్ఎస్ నాయకులు గుండాల్లా ప్రవర్తిస్తు ఎమ్మెల్యే ఈటెలపై దాడికి పాల్పడడం జరిగిందన్నారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు టీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కరాటే శ్రీను, లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

శుక్రవారం శంషాబాద్‌లో సదరు ఉత్సవాలు

-హాజరుకానున్న ప్రముఖులు...భారీ ఏర్పాట్లు

శంషాబాద్ నవంబర్2, ప్రభాతవార్త : శంషాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే సదరు ఉత్సవాలను శుక్రవారం రాత్రి నిర్వహించాలని నిర్ణయించినట్లు యాదవ సంఘం అధ్యక్షుడు నాన్నవాళ్ల కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ బండి శ్రీకాంత్ యాదవ్, ఆయిల్ బోయిన కృష్ణ యాదవ్, పిల్లనగోయిల జ్ఞానేశ్వర్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ... శుక్రవారం సాయంత్రం సదర్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జైపాల్ యాదవ్, బడుగు లింగయ్య యాదవ్, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యాదవ సోదరులు తమ పశు సంపద అయిన దున్నపోతులను అందంగా అలంకరించి సదర్ వేడుకల్లో వాటితో విన్యాసాలు చేయిస్తారని వివరించారు. యాదవ సోరులతో పాటు మున్సిపల్ మండల ప్రజలందరూ ఇందులో పాలుపంచుకోవాలని కోరారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాజ్యసభ మెంబర్ బడుగు లింగయ్య యాదవ్‌కు ఆహ్వానం పత్రం అందజేస్తున్న యాదవ సంఘం నాయకులు

టిఆర్ఎస్ ఓటమి భయంతోనే ఈటెల కాన్వాయ్‌పై దాడి

-మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య

చౌడాపూర్ నవంబర్2, ప్రభాతవార్త : మునుగోడో ఉప ఎన్నికలో టిఆర్ఎస్ ఓటమి భయంతోనే హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్‌పై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేశారని, దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య అన్నారు. ఈటల కాన్వాయ్‌పై భాజపా ప్రచార రథాలపై, కార్యకర్తలపై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చేసిన దాడికి నిరసనగా, రాష్ట్ర భాజపా ఆదేశాలకు మేరకు చౌడపూర్ మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, రామాంజనేయులు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకుడు జనార్ధన్ ,యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్, శ్రీను, నరేశ్ ముదిరాజ్, గోపాల్, చెన్నయ్య, రమేష్, చరణ్, శివకుమార్, నరేష్, పటేల్, భీమయ్య, మహేష్, పాల్గొన్నారు.

యాదవుల ఐకమత్యానికి ప్రతీక సదర్ సమ్మేళనం

సదర్ సమ్మేళనంలో పాల్గొన్న యాదవ్ సంఘం నాయకుల

యాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి శ్రీ మల్లిఖార్జునస్వామి యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యాదవుల సదరు సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిఐ లింగయ్య, ఎస్ఐ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐకమత్యానికి ప్రతీక సదర్ సమ్మేళనమన్నారు. సదర్ కార్యక్రమం నిర్వహించిన యాదవ సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లతో అందంగా ముస్తాబు చేసిన దున్నారాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదవ్ సంఘం వారు మాట్లాడుతూ యాదవులకు సదరు ఉత్సవం లక్ష్మీ పూజ వంటిదన్నారు. దున్నపోతులను, ఆవులు, గొర్రెలను అన్నం పెట్టే తల్లులుగా భావిస్తామన్నారు. సదరు ఉత్సవం రోజున దున్నలకు శుభ్రంగా స్నానం చేయించి పూలదండలతో అందంగా అలంకరించి పండుగలా జరుపుకుంటామన్నారు. ఈ వేడుకను చూసేందుకు ఇతర గ్రామాల నుండి జనాలు భారీగా తరలివచ్చారు.

ఐదుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు

-ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త: ఐదుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు అయిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామంలో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4050లను స్వాధీనం చేసుకొని కేసునమెదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య

సెమినార్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంఘం నాయకులు

కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో సెమినార్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. గ్రామీణ ఉపాధిహమీ చట్టం-సవాళ్ళు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధిహమీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ఉపాధిహమీ కూలీల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ.600లకు పెంచాలని అలాగే 200 పనిదినాలు కల్పించాలన్నారు. ఆయా అంశాలపై నిర్వహించనున్న సెమినార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, సంఘం ఉపాధ్యక్షులు నరేందర్, కొత్తూరు చంద్రయ్య, దస్తయ్య, జగన్, వెంకటేష్, బాలు, సత్తయ్య, కాశప్ప, శకనప్ప, రాములు పాల్గొన్నారు.

మరమ్మతుకు నోచుకోని ఘాన్నీమియా గూడ పోచమ్మ గుడి బోర్ వెల్

మరమ్మతుకు నోచుకొని బోరు వెల్ దృశ్యం

శంషాబాద్ నవంబర్2, ప్రభాతవార్త : శంషాబాద్ మండలంలోని ఘాన్నీమియాగూడ గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న బోర్ వెల్ చెడిపోయి నెల రోజులు కావస్తున్నా దాన్ని మరమ్మతులు చేయించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోచమ్మ దేవాలయం సమీపంలో ఉన్న ఈ బోర్వెల్ ద్వారా గ్రామంలోని మంచినీటి సరఫరా ట్యాంకుకు నీరు వెళ్తుందని దీనితో పాటు చుట్టుపక్కల ఇళ్లల్లోని ప్రజలు ఈ బోర్ నీటిని ఉపయోగిస్తూ ఉంటారని స్థానికులు తెలిపారు. బోర్ వెల్ చెడిపోయి దాదాపు నెల రోజులు కావస్తున్నప్పటికి దానిని మరమ్మతు చేయించడానికి ఎవరు ముందుకు రావడం లేదని గ్రామపంచాయతీ కార్యాలయంలో పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బోర్ వెల్ మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బస్తీవాసులు కోరుతున్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ సాయం స్ఫూర్తిదాయకం

-జిల్లా కలెక్టర్ నిఖిల

కిట్లను అందజేస్తున్న కలెక్టర్ నిఖిల

వికారాబాద్, నవంబర్ 02, ప్రభాతవార్త: భారీ వర్షాల కారణంగా ఇల్లు దెబ్బతిన్న వారికి తక్షణ సాయం అందించి బాధితులకు అండగా ఉంటున్న రెడ్ క్రాస్ సొసైటీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న నిస్సహాయులకోసం టార్పలిన్, వంట పాత్రలు, ఆరోగ్య సామాగ్రి కిట్లు బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా నిలిచి, విపత్తు సమయాల్లో విశిష్ట సేవలందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని అన్నారు. విపత్తు సమయాల్లో ప్రతి ఒక్కరు బాధితులకు అండగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్, అడిషనల్ ఎస్పీ రషీద్, డిపిఓ మల్లారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి సాయిచౌదరి, జిల్లా కోశాధికారి డాక్టర్ సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులను పంపిణీ

విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న ట్రస్ట్ నిర్వహకులు

కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త మండలంలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొడంగల్ పట్టణానికి చెందిన వినాయక ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు బాలప్రకాష్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ మాట్లాడుతు విద్యార్థుల విద్యాభివృద్ధిలో భాగంగా వినాయక ట్రస్ట్ నిర్వహకులు విద్యార్థులకు చేయూత అందించడం హర్షణీయమన్నారు. ఇందుకుగాను ట్రస్ట్ నిర్వహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి...

కొడంగల్ రూరల్, నవంబరు 2 (ప్రభాతవార్త): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం కొడంగల్ అధ్యక్షుడు జీ.జగన్‌మోహన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులు కొత్తూర్ చంద్రయ్య, కోస్గి దస్తప్ప, ఎర్ర

ములుగులో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

ములుగు, నవంబర్ 2 (ప్రభాతవార్త): మునుగోడులో బిజెపికి వస్తున్న ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక తెరాస పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌యాదవ్ అన్నారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గం పలివేలుగ్రామంలో తెరాస పార్టీ నాయకులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై చేసిన దాడులను ఖండిస్తూ బుధవారం ములుగులో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌యాదవ్ మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ ఓటమి తట్టుకోలేక బిజెపి కార్యకర్తలపై భౌతికదాడులకు దిగడం సరికాదని, తెరాస పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ఎన్ని గూండాయిజాలు చేసినా అక్కడ గెలిచేది బిజెపియే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన యాదగిరి, సిద్దిపేట జిల్లా మోర్చ ఉపాధ్యక్షురాలు కట్ట భాగ్యలక్ష్మి, మండల నాయకులు పల్లె ఆనంద్, స్వామిగౌడ్, రేగొండ, కనకయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వర్గల్‌లో...

వర్గల్‌లో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

వర్గల్, నవంబర్ 2 (ప్రభాతవార్త): ఓటమి భయంతోనే టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గుండాలు దాడులకు పాల్పడుతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్, బూత్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ ఆరోపించారు. మునుగోడు నియోజకవర్గం పలివేల గ్రామంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనుచరులు, పార్టీ గుండాలు దాడిచేయడాన్ని నిరసిస్తూ బుధవారం వర్గల్‌లో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని దాడులకు పాల్పడినా, జిమ్మిక్కులు చేసినా బిజెపి అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు జాలిగామ శంకర్‌గౌడ్, మండల కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి దిండి నాగరాజు, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి కిచ్చిగారి పాండు, మండల బిజెపి కార్యవర్గ సభ్యులు వెంకటేష్‌గౌడ్, బన్నిరెడ్డి, సాయియాదవ్, సాయితేజ, మండల సోషల్ మీడియా కన్వీనర్ మధుగౌడ్ పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలను వదిలిన సర్పంచ్

రాంసాగర్ చెరువులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

రాయపోల్, నవంబరు 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చేస్తున్న చేప పిల్లలను సర్పంచ్ కొండారి సంధ్యారాణి గణేష్ వెంకటాద్రి చెరువులో బుధవారం గంగపుత్రులతో కలిసి వదిలారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాగి చంద్రం, వార్డు మెంబర్లు రాజు, పోచయ్య, మత్స్యకారుల అధ్యక్షులు లక్ష్మినారాయణ, సత్యనారాయణ గౌడ్, యాదగిరి, లింగం, వెంకటేష్, సత్యనారి తదితరులు పాల్గొన్నారు.

సింగాటం చెరువులో...

చెరువులో చేప పిల్లలు వేస్తున్న బెండె మధు, తదితరులు

గజ్వేల్, నవంబర్ 2 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలోని చెరువులో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు, ఎంపిపి దాసరి అమరావతి ఆధ్వర్యంలో బుధవారం చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. దేశ రాజకీయాల్లో సిఎం కెసిఆర్ రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులతో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాటికొండ మధుసూదన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు రాంచంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, కుంట రాజు, శ్రీనివాస్, దార స్వామి, ఎండి.షాదుల్లా, యాదాగౌడ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే ఆరోగ్యం, ఆనందం

-యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అశోక్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

యోగాతో ఆరోగ్యంతో పాటు ఆనందం ఉంటుందని యోగాసనా స్పోర్ట్స్ అసోసియోషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తోట అశోక్ అన్నారు. బుధవారం రోజున వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో యోగా ఫర్ ఆస్తమా శ్వాసకోశ వ్యాధుల వారికి గత కొద్ది రోజులుగా సిద్ది పేటలో నిర్వహిస్తున్న శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ప్రతినిత్యం యోగా సాధన చేయడంతో అనేక వ్యాధుల నుండి ఉపశమనం కలగడంతోపాటు దరి చేరవని, శరీరానికి మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. అనంతరం వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ సొసైటీ ఆధ్వర్యంలో అనేక రకాల యోగా శిక్షణ శిభిరాలు నిర్వహిం చడం జరు గుతుందని శిబిరంలో నేర్చుకున్న సాధనలను ప్రతీ రోజు చేయాలన్నారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు తోట సతీష్,గంగాపురం శ్రీనివాస్, తోట సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్, సొసైటీ ఉపాధ్యక్షుడు రాజమల్లు,సభ్యులు రాజ్‌కుమార్, వేణు, కవిత, సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అశోక్

సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాహుల్‌గాంధీ సూచన

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

సిఎం కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ తరుపున చేస్తున్న కార్యక్రమాలపై ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డితో పాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షరెడ్డిలను అభినందించారు. బుదవారం రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కి చేరుకోవడంతో నర్సారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నుంచి భారీగా కార్యకర్తలతో కలసి జూడోయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డిని రాహుల్ గాంధీ ఆప్యాయంగా పలకరిస్తూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేలా నాయకులు, కార్యకర్తలతో కలసి ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం నర్సారెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జూడో యాత్రతో వచ్చే ఎన్నికల్లో కేంద్రంతోపాటు రాష్ట్రంలోనూ అధికారంలోకి రావ డం ఖాయమన్నారు. మునుగోడు ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా డబ్బులు వసూల వర్షం కురిపించి ప్రజాధనం దుర్వినియోగం చేశా రని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తు న్నారని మునుగోడులో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరుపాక శ్రీనివాస్‌రెడ్డి, పొన్నాల నర్సిరెడ్డి, రఫిక్, మనవి రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీతో ఆంక్షరెడ్డి

సిఎం కెసిఆర్ చిత్రపటాన్ని దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

ఓటమిని జీర్ణించుకోలేకే బిజెపి నేతలపై దాడులు

నర్సాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త: మునుగోడులో ఉప ఎన్నికల సందర్భంగా ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులపై టిఆర్ఎస్ కార్యకర్తల దాడిని నిరసిస్తు నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవుతుందని జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకులపై దాడులు చేశారని ఆరోపించారు. ఎన్ని నాటకాలు ఆడినా మునుగోడులో బిజెపి విజయం సాధిస్తుందన్న ధీమాను వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాల్లాస్ మల్లేష్‌గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్‌గుప్త, నాయకులు గుండం శంకర్, నాగరాజు, ఎరుకలి యాదగిరి, బాల్‌రాజు, శ్రీకాంత్, బిజెవైఎం అధ్యక్షులు ప్రేమ్‌సాగర్, రాజేశ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కౌన్సిలర్

హుస్నాబాద్, నవంబరు 2, ప్రభతవార్త : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ కొంకటి నళినిదేవిరవి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని ఒకటవ వార్డు నేతాజీ నగర్‌లో మున్సిపల్ సిబ్బందితో రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలంలో డాక్టర్ రవితో పాటు పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

మిత్రులకు అండగా నిలిచిన తోటి మిత్రులు

బెజ్జంకి నవంబర్ 2, ప్రభాతవార్త : మిత్రుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని సామజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న తోటి మిత్రులు అతడి కుటుంబానికి రూ.11,000 ఆర్థికసహాయం అందజేశారు. మండలంలోని గాగిళ్ళపూర్ గ్రామానికి చెందిన సంతోష్ చారి అనే వ్యక్తికి రెండు కిడ్నిలు పాడవడంతో భార్య ఒక కిడ్నీ ఇవ్వడం జరిగింది. వారిరు వులు ఆరు నెలల పాటు నిమ్స్ ఆసుపత్రిలోనే ఉంటూ చికిత్స తీసుకోవా లని వైద్యులు సూచించగా అక్కడే ఉండి చేయించుకోలేని వారి ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ సోషల్ మీడియాలో కావడంతో చెలించిన సంతోష్ పదవతరగతి 2001-2002 బెజ్జంకి పూర్వ విధ్యార్థులు బుదవారం రోజున 11,000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సి మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

4,5 తేదీల్లో బివిఆర్ఐటిలో 3వ అంతర్జాతీయ సదస్సు

నర్సాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త:

ఈ నెల 4, 5 తేదీల్లో బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్, బయో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్‌పై అంతర్జాతీయ సదస్సును నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసదస్సును బివిఆర్ఐటి డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్, ఎన్ఐటి జలందర్ తో కలిసి నిర్వహిస్తుంది. కెమికల్ బయో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రంగాల్లో అసలైన పరిశోధనా సహకారాలను ఆహ్వానిస్తుంది. ఈ అంతర్జాతీయ సదస్సును శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సోసైటీ చైర్మన్ కెవి.విష్ణురాజు ప్రారంబిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతితిగా హైద్రాబాద్‌లోని ఐఐసిటి సీనియర్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీధర్, గౌరవ అతిథిగా కిరణ్‌కుమార్, చీఫ్ మేనేజర్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోల్ కెమికల్స్ ఇంజనీరింగ్, అండ్ టెక్నాలజీ హైద్రాబాద్ లు పాల్గొంటారని తెలిపారు.

రైతులు ఆర్థిక ప్రగతి సాధించాలి

హుస్నాబాద్ నవంబర్ 2,ప్రభాతవార్త : పంట సాగుతోపాటు అనుబంధం గా పాల ఉత్పతి ్తని ఎంచుకుంటే రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని మురళిధర్ రావు అన్నారు. బుధవారం హుసా ్నబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో రైతు సేవా సమితి ఎన్జివో ఆధ్వర్యంలో పాడి రైతు ఉత్పత్తిపై అవగాహన కార్య క్రమం ఏరా ్పటు చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు జనగామ మురళిధర్‌రావు రైతులకు అవగాహన కలి ్పంచారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఒకే పంట మీద ఆధారపడి పని చేస్తే ప్రకృతి వల్ల ఏరా ్పడే నషా ్టలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురౌతున్నాయన్నారు. పంట సాగుతో పాటు పాల ఉత్పతులను కూడా ఎంచుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చని వారికి సూచించారు. పశుపోషన కష్టమైన కాని ఆర్థిక లాభాలు ఉంటాయన్నారు. సంస ్థ సేవా కార్యక్రమాల కోసం ఎన్ఆర్ ఐలు సహాయం చేయడానికి ముందుకు వసా ్తరని, వారి సేవలను మనం ఉపయోగించుకోని మరింత ఆర్థిక చేయూత అందించేందుకు ముందుకు వస్తారని తెలిపారు. ఎన్ఆర్ఐలు ఎర్రబెల్లి విజయలక్ష్మి ప్రతాప్ రావు, జనగామ శ్వేతలు 7గురు రైతులకు రూ.50,000ల చొప్పున రూ.3.50లక్షలు అందించారు. ఈ కార్యాక్రమంలో అధ్యక్షుడు మంతెన

సమావేశంలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి రద్దు

-టిపిసిసి సభ్యుడు సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, నవంబర్ 2 ప్రభాతవార్త: ధరణి పోర్టల్ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే దాన్ని రద్దుచేస్తామని టీపీసీసీ సభ్యులు సంజీవరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలో ఉతులూర్, బూరుగుపల్లి, శంకరంపేటలలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6వ తేదీన రాహుల్‌గాంధీ పాదయాత్ర నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మండల పరిధిలోని రాణి శంకరమ్మ భూములను తిరిగి సాగు చేసుకుంటున్న రైతులకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, నారాగౌడ్, సంగమేశ్వర్, విజయ్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, వినోద్ పాటిల్, సాయిరెడ్డి, సంగప్ప, వీరాగౌడ్, ఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో విలేజ్ మ్యాప్ వేసిన విద్యార్థులు

విలేజ్ మ్యాప్‌ను వేసిన విద్యార్థినీ విద్యార్థులు

నర్సాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థిని విద్యార్థులు విలేజ్ మ్యాప్‌ను వేయడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విద్యా ర్థులు లింగాపూర్ గ్రామ మ్యాప్‌ను వేశారు. మ్యాప్‌లో ప్రతి వాడ, బజార్‌ను, గల్లి దృశ్యాలను చిత్రికరించారు. మ్యాప్‌తో గ్రామ పరిసరాలను ఒకేచోట నుండి వీక్షించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో లింగాపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పలపు అశోక్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఉప్పలపు లక్ష్మినర్సయ్య, గ్రామస్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లోజుల మధురమ్మ మృతికి సంతాపం

హుస్నాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త : భారత విప్లవోద్యమానికి ఊఎ రులు ఊది ఇద్దరు కుమారులను ప్రజలకోసం మావోయిస్టులకు అందించిన మాతృమూర్తి మల్లోజుల మధురమ్మ సోమవారం రాత్రి తుదిశ్వాస విడువడం పట్ల సిపిఐ(ఎంఎల్)ప్రతిఘటన కార్యదర్శి షేక్‌షావలి, పిఐఎల్ రాష్ట్ర కన్వీనర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంత అక్కన్నపేట మండలం కపూర్‌నాయక్ తండ గ్రామ సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ ఒక ప్రకటనలో విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు నక్సల్బరీ విప్లవోద్యమానికి ఇద్దరు కొడుకులను అందించిన వీరమాత మధురమ్మ అని కొనియాడారు. మల్లోజుల కోటేశ్వరరావు(కిషన్‌జీ), మల్లోజుల వేణుగోపాల్ మావోయిస్టులకు అందించి పేదలు బడుగు బలహీనవర్గాల గోసలను తీర్చేందుకు తోడ్పడిన ధీరురాలు త్యాగమూర్తి మధురమ్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ప్రాథమిక పాఠశాలకు బెంచిల వితరణ

చిన్నశంకరంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని జంగరాయి తండా ప్రాథమిక పాఠశాలలో సీ జెంట ఇండియా లిమిటేడ్ సౌజన్యంతో బుధవారం 15 బెంచిలను బహుకరించారు. ఈ సందర్భంగా యజమాన్యం సిబ్బంది మాట్లాడుతూ... పాఠశాలకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా కల్పించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి రమేష్, సోసైటి మాజీ చైర్మన్ అంజిరెడ్డి, పరిశ్రమ ప్రతినిధులు బాలరాజ్‌గౌడ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

కొల్చారం, నవంబర్ 2 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 9 గంటలకు ప్రజ లకు మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కండక్టర్ జూలకంటి సంగమేశ్వర్ బుధవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు హాజరైన తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎడిఎ బాబునాయక్

ఆయిల్‌ఫామ్ సాగుకు ముందుకు రావాలి : ఎడిఎ

గజ్వేల్, నవంబర్ 2 (ప్రభాతవార్త): రైతులు ఎక్కువ లాభాలను ఇచ్చే ఆయిల్‌ఫామ్ పంటలను సాగు చేయడానికి ముందుకు రావాలని ఎడిఎ బాబునాయక్ పేర్కొన్నారు. గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో రైతు లకు ఆయిల్‌ఫామ్ పంట సాగుపై వ్యవసాయాధికారి నాగరాజు ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతులు ప్రభుత్వం ఇస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆయిల్‌ఫామ్ సాగుపై అపోహలు మాని సాగుకు ముందుకు రావాలని అన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకు అవసరమగు మొక్కలు, డ్రిప్ సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందని, తోట నిర్వహణ కోసం ఎకరాకు రూ.4,200 నాలుగు సంవత్సరాలపాటు ఇస్తుందన్నారు. మార్కెటింగ్‌లో ఎలాంటి దళా రుల వ్యవస్థ ఉండదని, మొక్కలు నాటిన తర్వాత మూడు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసుకోవచ్చని, 4వ సంవత్సరం నుంచి 10 టన్నుల దిగుబడి వస్తుందని, లక్ష నుండి లక్షా 20వేల నికర ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యనర్సింలు, ఉపసర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఏఈఓ జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

రామాలయం పునర్నిర్మాణాన్ని పూర్తి చేయాలి

గజ్వేల్, నవంబర్ 2 (ప్రభాతవార్త): పట్టణంలోని శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయం పునర్నిర్మాణం పనులు వేగం గా పూర్తి చేయడంలేదని త్వరితగతిన పూర్తిచేయాలని బుధవారం గజ్వేల్ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్యాణ్‌కార్ నర్సింగరావు, పలువురు నాయకులు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజమౌళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గజ్వేల్ పట్టణ ప్రజల కోరిక మేరకు నాలుగున్నర కోట్ల నిధులు మంజూరుచేసి శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయాన్ని అద్భుతంగా నిర్మించాలనే ఉద్దేశంతో పునర్నిర్మాణం చేపట్టగా పనులు నత్తనడకగా నడుస్తున్నాయన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం మండపాన్ని నిర్మించిన తర్వాత ఆలయ రాజగోపురం నిర్మించాల్సి ఉండగా ప్రధాన ఆలయానికి కొద్ది దూరంలోనే రాజగోపురం నిర్మాణ పనులు చేపట్టడానికి అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు. అలా కాకుండా చుట్టూ తిరుమల వీధులను కలిపి నిర్మించడం వల్ల భవిష్యత్తులో ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లకు వివరించినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా మున్సిపల్ బాడీ మీటింగ్ పెట్టి సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావుల దృష్టికి తీసుకెళ్ళి ఆలయాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో బాకి స్వామి, అమరేందర్ తదితరులు ఉన్నారు.

సదర్ కార్యక్రమానికి ఎమ్మెల్సీకి ఆహ్వానం

ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కన్నాయాదవ్

గజ్వేల్, నవంబర్ 2 (ప్రభాతవార్త): గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞా పూర్‌లో ఈనెల 6వ తేదీన సదర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల యాదవ సంఘం అధ్యక్షుడు కన్నాయాదవ్ తెలిపారు. సదర్ కార్యక్రమా నికి హాజరుకావాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండె మధులకు బుధవారం ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కన్నాయాదవ్ మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్‌లో ప్రతి ఏటా సదర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శనగలో విత్తనశుద్ధి చేసుకోవాలి : ఎవో

శనగ విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న ఏఓ నాగేందర్‌రెడ్డి

మర్కుక్, నవంబర్ 2 (ప్రభాతవార్త): శనగలో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకున్నట్లయితే ఎండు తెగులు తగ్గుతుందని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన మర్కుక్‌లో బుధవారం క్షేత్ర స్థాయిలో శనగ విత్తన శుద్ధిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాస్వరం కరిగించే బాక్టీరియా తప్పనిసరిగా వేసుకోవాలని ఈ బాక్టీరియా వివిధ ఆమ్లాలను ఉత్పత్తిచేసి కరగని స్థితిలో ఉన్న బాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందిస్తాయని తెలిపారు. దీంతో బాస్వరం ఎరువుల మోతాదు 20 నుండి 25 శాతం తగ్గించవచ్చన్నారు. ఎకరానికి 500 మిల్లీ గ్రాముల ద్రవణాన్ని 10 కిలోల చిలికిన పశువుల ఎరువులు కలిపి పొలాల్లో చల్లుకోవాలని సూచించారు. భూమిలో తేమ శాతం నిలబడి మొక్క వేరు వ్యవస్థ బాగుంటుందన్నారు. రైతులు పొలాల్లో పాస్పో బాక్టీరియాను వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు రజినికాంత్, విష్ణు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ములుగు, నవంబర్ 2 (ప్రభాతవార్త): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల గ్రామానికి చెందిన కొల్తూరు బాబు(36) వృత్తిరీత్యా కేబుల్ ఆపరేటర్ కాగా మంగళవారం రాత్రి 7గంటల సమయం లో వంటిమామిడికి హోండా ఆక్టివా ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో అతడి తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకొని బాబును చికిత్స నిమిత్తం లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం ఆసుపత్రికి తరలిస్తు

గీతం మాథురికి డాక్టరేట్

పటాన్‌చెరువు, నవంబరు 2, ప్రభాతవార్త: వైద్య నెట్ వర్క్‌లలో పరస్పర చర్యకోసం పాస్ట్‌వేర్ నిర్వహించిన రేడియో ఆధారిత కమ్యూనికేషన్ వాస్తవ వినియోగంపై విశ్లేషణ, దానిపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని మాథురి గుమ్మినేనికి డాక్టరేట్ వరించిందని పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ పి త్రినాథరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాథురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫోసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి మాధవి, ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మాథురిని అభినందించారు.

టిబి వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పోష్టికాహారం

టిబి వ్యాధి గ్రస్తులకు ఉచిత పోషకాహారాన్ని అందజేస్తున్న దృశ్యం

సదాశివపేట, నవంబర్ 2, ప్రభాతవార్త: ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సదాశివపేట మండలానికి చెందిన టిభి వ్యాధి గ్రస్తులకు బుధవారం పోషకాహారం కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎ.శివకుమార్ చొరవతో గోకుల్‌దాస్ బజాజ్, నిజాంపూర్ జగదీశ్వర్‌లు దాతలుగా ముందుకు వచ్చారు. వీరి సహాయ సహకారాలతో టిభి వ్యాధిగ్రస్తులకు ఆరు మాసాలకు సరిపోను పోషకాహారాన్ని అందజేశారు. సమారుగా 50మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు వైద్య ఆరోగ్య శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రిదేవి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రాజేశ్వరి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కమ్యూనిటి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన వహించారు. సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నిషియన్ సుబ్రమణ్యం, వ్యాధి గ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

జోడో యాత్ర ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి, నవంబర్ 2 ప్రభాతవార్త: రాహుల్‌గాంధీ నిర్వహి స్తున్న భారత్ జోడో యాత్ర ఈనెల 6వ తేదిన నారాయణఖేడ్ తాలుకాలోకి ప్రవేశించనున్నట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం డీసీసీ ప్రధానకార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డి పెద్దశంకరంపేట, నిజాంపేట, మాసాన్‌పల్లి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పెద్దశంకరంపేట మండలంలోని కోలపల్లి వద్ద నుంచి ప్రారంభం కానున్న యాత్రకు సంబంధించిన వాటిపై తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ యాత్ర నారాయణఖేడ్ తాలుకా కోలపల్లిలో ప్రారంభమై మహదేవ్‌పల్లి శివారు వరకు కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈయన వెంట రాధాకిషన్, కృ ష్ణారెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్,జయందర్,సాయిలు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై టిపిటిఎఫ్ విన్నపం

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 2, ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ జిల్లా కమిటీ అధికారులకు వినతి చేయడమైనది. మొదటి సమ్మేటివ్ పరీక్షలు జరుగుతున్న సమయానికి కూడా చాలా పాఠశాలల్లో తగినంత ఉపాధ్యాయులు లేక అన్ని విషయాలు బోధించలేక, పరీక్షల మూల్యాంకన భారం మిగతా విషయ ఉపాధ్యాయులపై పడింది. ఉపాధ్యాయులు లేకుండా ఇలాటే విద్యా సంవత్సరం కొనసాగితే పదవ తరగతి ఫలితాల మీద తీవ్ర ప్రభావా న్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగార శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్ లు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామాయంపేట, నవంబర్ 2, ప్రభాతవార్తః రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో బుధవారం నాడు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక మార్కెట్ కమిటీ లో సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్‌లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలలోనే దాన్యాన్ని అమ్మాలని కోరారు. ఇందుకు మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2060, కామన్ రకం రూ.2040లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, తహశీల్దార్, ఎంపిడివో ఉమాదేవి, సొసైటీ డైరెక్టర్‌లు పోచమ్మల ఐలయ్య, దేవుని నర్సింలు, నరేందర్, సీఈవో పుట్టి నర్సింలు (గజ్జెల్), వెంకటస్వామితో పాటు రైతులు పాల్గొన్నారు.

పండ్లు,కూరగాయల మొక్కలలో అంటుకట్టు విధానంపై విద్యార్థులకు శిక్షణ

పెద్దమందడి,నవంబర్ 02 ప్రభాతవార్త: శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన నిధులతో నిర్వహిస్తున్న నర్సరీ ఏర్పాటు, నాణ్యమైన మొక్కల ఉత్పత్తికి సర్టిఫికేట్ శిక్షణ కార్యక్రమం మోజర్లలోని ఉద్యానవన కళాశాలలో విజయవంతంగా కొనసాగుతుంది. అంటు మొక్కలతో దిగుబడి, నాణ్యత పెరుగుతుందని కళాశాల అసోసియేట్ డీన్ లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులు అంటు మొక్కల తయారీలో నిష్ణాతులయితే సొంతంగా నర్సరీ ఏర్పాటు చేసుకొని లాభాలు పొందవచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం కూరగాయాల్లో అంటుకట్టే విధానంపై విద్యార్థులకు శిక్షణ ఏర్పాటు చేశారు. అంటుకట్టిన కూరగాయ మొక్కలు సాగు చేస్తే రెట్టింపు దిగుబడి పొందవచ్చునని కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.పిడిగం సైదయ్య అన్నారు. సమస్యాత్మక భూముల్లో సైతం అంటు మొక్కలు మేలైన దిగుబడి ఇస్తాయని ఆయన తెలిపారు. తెగుళ్లు ఎక్కువగా సోకే భూములలో అంటు మొక్కల సాగుకు ఎనలేని ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. పండ్ల మొక్కలు, కూరగాయాలలో వివిధ పద్ధతుల్లో అంటుకట్టే విధానాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

దళారులకు అమ్ముకొని దగాపడొద్దు

- కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి
డిసిఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి

మన్‌సాన్‌పల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

వెండికోల్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి అధ్యక్షుల దృశ్యం

జోగిపేట, నవంబర్ 02,ప్రభాతవార్త: రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని లాభ పడాలని డిసిఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి, రోళ్లపాడు, చింతకుంట, అన్నాసాగర్, నాదులాపూర్, మాసానిపల్లి, కొండారెడ్డిపల్లి, సాయిబాన్‌పేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో క్వింటాలుకు రూ.2060 ఇస్తారని ఆయన పేర్కొన్నారు. అయితే ధాన్యం తేమ లేకుండా, చెత్త లేకుండా తీసుకురావాలని సూచించారు. దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని రైతులు నష్టపోవొద్దని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఇచ్చిన రైతులకు డబ్బులు కూడా త్వరగానే అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పి.నారాయణ, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మానిక్‌రెడ్డిలతో పాటు ఐకెపి, డిసిఎంఎస్, పిఏసిఎస్‌లకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చౌటకూరులో..

చౌటకూరు, నవంబరు 2, ప్రభాతవార్త: గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంకట కిష్టాపూర్, వెండికోల్, ఉప్పరి గూడెం, బొమ్మా రెడ్డిగూడెం,లక్ష్మిసాగర్, పోసానిపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి తహసీల్దార్ కిష్ట య్య, ఎంపిడిఓ మధులతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యాను 2060 రూపాయలకు, కామన్ గ్రేడ్ ధాన్యంను 2040 రూపాయలకు కొనుగోలు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామైఖ్య సంఘాల మహిళలు, రైతులు, ఐకెపి సిబ్బంది ఏటిఎం శివలక్ష్మీ, సిసిలు శ్రావణ్, శేఖర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కంగ్టిలో..

సంగారెడ్డి, నవంబర్ 2, ప్రభాతవార్త: కంగ్టి మండల పరిధిలోని తడ్కల్, ఘనపూర్, జంమ్గి (కె) గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు బుధవారం నాడు కంగ్టి ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కోట ఆంజనేయులు, సర్పంచ్ గడ్డం మనోహర్, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుండి నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదే విధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని, తెలంగాణ ప్రభుత్వం ప్రతి పంటకు గిట్టుబాటుధర కల్పిస్తుందని, రైతులు తమ పట్టాపాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్‌లు తీసుకోని వరికొనుగోలు కేంద్రాలకు రావాలని సూచించారు. అదే విధంగా వడ్లను ఎండబెట్టి తేమ శాతాన్ని తగ్గించి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో..

టేక్మాల్, నవంబర్ 2, ప్రభాతవార్త: టేక్మాల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను టేక్మాల్ ఎంపీపీ చింతా స్వప్నరవి, తాహిసిల్దార్ హర్దీప్‌సింగ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంఆణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం పర్తిగా కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందన్నారు. మండల పరిధిలోని ఏల్లుపేట, ఎల్పుగొండ, సూరంపల్లి గ్రామాలలో బుధవారం నాడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పండించిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసేందుకు గాను దేశంలో ఎక్కడ లేని విధంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని వారు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర ఏ గ్రేడ్‌కు 2060 రూపాయలు, బి గ్రేడ్‌కు 2040 ధర ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపడతారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏఓ రాంప్రసాద్, ఏల్లుపేట సర్పంచ్ బోరంచ సాయిలు, ఎల్పుగొండ సర్పంచ్ నారాయణ, టేక్మాల్ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త: సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఖాజాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు జెడ్పిటీసీ రాఘవరెడ్డి, ఎంపీటీసీ మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి పంటకు మద్దుతు ధర కల్పించి రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే సిఎం కెసిఆర్ ఈ వరి కొనుగోలు క్రేంద్రాల ప్రక్రియను ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృషితో ప్రతి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొవాని, దళారుల చేతుల్లో మోసపోకుడాదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సూచన మేరకు ఈ సారి గతంలో కంటే అధికందగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిందన్నారు. సిర్గాపూర్ మండల నల్లవాగు కాలువల ద్వారా వివిధ గ్రామాలలో ఎకరాలకు నరు అందిస్తుందన్నారు. వర్షాలు అననుకూలించడం, భూగర్భజలాలు పెరగడం, చెరువులలో పుష్పలంగా నీరు నిల్వ ఉండడంతో మండలంలోని పెద్ద ఎత్తున వరి పంట దిగుబడి పెరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, నాయకులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జంమ్గి (కె)లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఖాజాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

దుండగులను శిక్షించాలంటూ నిరసన చేస్తున్న సంగారెడ్డి మాల మహానాడు నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 2, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా తొర్రూర్ మండలం రేవులపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, దళితరత్న డాక్టర్ బి జనార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కావాలనే కూలగొట్టిన దుండగులను వెంటనే శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేశం, ప్రధాన కార్యదర్శి జే మధుసూదన్, జిల్లా నాయకులు బి మురళి, రిటైర్డ్ టీచర్ రామ్ చందర్, దానయ్య, పద్మారావు, జిల్లా మాల మహానాడు యువజన నాయకులు బి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు

నిజాంపేట, నవంబర్ 2, ప్రభాతవార్తః దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అన్నారు. ఈ మేరకు ఆయన వెంకటాపూర్ గ్రామంలోని ఐకెపి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2060, మరియు బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 చొప్పున క్వింటాల్ ధాన్యానికి అందిస్తున్నారని, ప్రజలు తమ ధాన్నాన్ని ఆరబెట్టి తేమశాతం మరియు పొల్లు లేకుండా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్‌కుమార్, ఏపీఓ వెంకటస్వామి, దయాకర్, సత్యనారాయణ రెడ్డి, ఐకెపి మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

రామాయంపేట, నవంబర్ 2, ప్రభాతవార్తః మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ, బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం నాడు రామాయంపేటలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మునుగోడులో ఓడిపోతామనే భయంతోనే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ గుండాలు దాడిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెరాస తరపున ఇంచార్జిగా ఉన్న పళ్ల రాజేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో ఎలాగైనా బిజెపి గెలుస్తుందని భయంతో కావాలనే బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై దాడిచేసారన్నారు. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేస్తూ ఓటర్లను మభ్యపెట్టినా, ఇంకా ఏంచేసినా బిజెపి గెలుస్తుందన్నారు.దాదాపు 200 మంది గుండాలు ఈటల రాజేందర్, జము నల పైన దాడి, ప్రచార వాహనాల ధ్వంసం చేయడం దారుణమన్నారు. దీని వెనక పళ్ల రాజేశ్వర్‌రెడ్డి తెరాస హస్తం ఉందన్నారు. దీనిని బిజెపి ఖండిస్తుందని, మళ్లీ ఇలాంటి చర్యలు జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివరాములు, పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్‌కు మార్, కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షుడు దయానందరెడ్డి, శ్యామ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సంగయ్య, యాదగిరి, కార్తిక్, రంగయ్య, శ్రీనివాస్, శేఖర్, అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, నవంబర్ 2, ప్రభాతవార్తః మునుగోడు నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహిస్తున్నటువంటి ఈటెల రాజేందర్ మరియు బిజెపి కార్యకర్తలపైన టీఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు బుధవార నాడు నిజాంపేట మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మునుగోడులో బిజెపి గెలవడం పక్కా అని అందుకే టీఆర్ఎస్ నాయకులు దాడికి దిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధన కార్యదర్శి నరేష్ మహాంకాళి, ఉపాధ్యక్షుడు అనుపాటి రాజిరెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రమావత్ కిషన్ నాయక్, మండల కార్యదర్శి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఇఓ అంజయ్య

విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలి

ఎంఇఓ అంజయ్య

చౌటకూరు, నవంబరు 2, ప్రభాతవార్త: విద్యా ప్రమాణాల మెరుగకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని మండల విద్యాధికారి డి అంజయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చౌటకూరు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో కొనసాగుతున్న తొలి మెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థుల సామర్థాలు తెలుసుకుని అంతర్జాలంలో నమోదు చేశారు. విద్యార్థులు పాఠశాలకు విధిగా హాజరయ్యేలా చూడాలని, పోషకులతో విద్యార్థుల విషయమై చర్యిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, భాస్కర్, సిఆర్‌పిలు ఆంజనేయులు, మల్లేశం పాల్గొన్నారు.

రైతులకు కుసుమ విత్తనాల మినికిట్ల పంపిణీ

రైతులకు కుసుమ విత్తనాలను అందచేస్తున్న దృశ్యం

నాగల్‌గిద్ద, నవంబరు 2, ప్రభాతవార్త: మండలంలోని కిషన్ నాయక్ తండాలో బుధవారం రైతులకు కుసుమ విత్తనాల మిని కిట్లను పంపిణి చేశారు. కుసుమ, శనగ పంటల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, ఏఇఓ సంతోష్, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

రామాయంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం

రామాయంపేట, నవంబర్ 2, ప్రభాతవార్తః జోగుళాంబ గద్వాల జిల్లా దరూరు మండలంలోని రేవులపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని అదే గ్రామానికి చెందిన వ్యక్తి రాడ్డుతో పగుల కొట్టడం హేయమైన చర్య అని రామాయంపేటలోని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం నాడు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహంకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మద్య అంబేడ్కర్ విగ్రహాలపై దాడులు చేస్తూనే ఉన్నారని, అంబేడ్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం, చేతులు విరగొట్టడం చేస్తున్నారని, నిన్నటి రోజున ఏకంగా విగ్రహాన్ని ధ్వంసం చేశారంటే ఇది కావాలనే కుట్ర పూరితమైన ఆలోచనతో దాడులు చేస్తున్నారు. ఇది యావత్ భారత సమాజానికే అవమానమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గద్వాల జిల్లాలోనే ఎక్కువగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం అక్కడ ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. ఇది రాష్ట్రంలో ఉండబడే దళిత సామాజిక వర్గాలపై దాడిగా పరిగణించాలన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి అట్టి గ్రామాన్ని సందర్శించి అలాగే ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో ఈ దాడి వెనక ఏవైనా దుష్టశక్తులు ఉంటే వాటిని బయటకు తీసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి రాజు, లద్ద నర్సింలు, మల్యాల కిషన్, కౌన్సిలర్ అనిల్‌కుమార్, విజయలక్ష్మి, సిపిఎం బాల మణి, సిఐటియు సత్యం, బైరం కుమార్, బైరం సిద్దరాములు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

రోడ్డుపై బస్సుల కోసం ధర్నా చేస్తున్న విద్యార్థులు

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

న్యాల్‌కల్, నవంబరు 2, ప్రభాతవార్త: ఆర్టీసి అధికారులు నిర్లక్ష్యం మూలంగా తమ చదువులకు ఆటంకాలు కల్గుతున్నాయని విద్యార్థులు ఆందోళనకు దిగిన సంఘటన బుధవారం జహీరాబాద్-బీదర్ రోడ్డుపై మండలంలోని పిజి కళాశాల ఎదురుగా చోటు చేసుకుంది. విద్యార్థుల కథనం ప్రకారం మండలంలోని రేజింతల్, ఖలీల్‌పూర్, మిర్జాపూర్(బి), గంగ్వార్, మెటల్‌కుంట, బసంత్‌పూర్, రజోలా, మామిడ్గి, కల్బేమల్ గ్రామాల నుంచి మండల కేంద్రమైన న్యాల్‌కల్, హద్నూర్ గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చదువు కోసం విద్యార్థులు వందల సంఖ్యలో వెళుతూ ఉంటారు. జహీరాబాద్ ప్రాంతం నుంచి న్యాల్‌కల్, హద్నూర్‌కు వెళ్లేందుకు సరిపడా బస్సులు లేకపోవడం, వచ్చిన కళాశాలల సమయానికి రాకపోవడం, అటుగా బస్సులు వచ్చినా ఆపకపోవడంతో కళాశాలలకు వెళ్లేందుకు నిత్యం నరకం అనుభవిస్తున్నామని విద్యార్థులు ఆందోళన చెందారు. సమయానికి కళాశాలలకు వెళ్లలేక చదువులకు ఆటంకాలు కల్గుతున్నాయని విచారం వ్యక్తం చేస్తూ బుధవారం పిజి కళాశాల ముందు విద్యార్థులు నిరసనకు దిగారు. విద్యార్థుల రాస్తారోకోతో అటుగా వెళ్లే వాహ